
# సీబీఐటీ ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో “రియాక్ట్ జెఎస్ ” పై రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

హైదరాబాద్‌లోని చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) విభాగం ఆధ్వర్యంలో, పాంటెక్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో సంయుక్తంగా “రియాక్ట్ జెఎస్” పై రెండు రోజుల జాతీయ స్థాయికార్యశాలను అక్టోబర్ 30 మరియు 31, 2025 తేదీలలో నిర్వహిస్తోంది. ఈ కార్యశాల అక్టోబర్ 30, 2025న ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. రవీంద్ర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్), విద్యార్థులు ప్రాక్టికల్ నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యశాల ద్వారా అనే ప్రముఖ జావాస్క్రిప్ట్ లైబ్రరీని ఉపయోగించి ఆధునిక వెబ్ అప్లికేషన్లు అభివృద్ధి చేయడం నేర్పించడం లక్ష్యం. పాంటెక్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన శ్రీమతి అలేఖ్య వుత్లా మరియు శ్రీ శివ ప్రసాద్ ఈ వర్క్‌షాప్ కు రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరిస్తూ, విద్యార్థులను రియల్‌టైమ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై ప్రాక్టికల్ సెషన్‌ల ద్వారా మార్గదర్శనం చేస్తున్నారు.ఈ కార్యక్రమం సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మరియు ఎంసీఏ



విభాగాధిపతి డాక్టర్ బి. ఇందిరా గారి మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతోంది. ఈ వర్క్‌షాప్‌ను అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ పి. కృష్ణ ప్రసాద్ మరియు డాక్టర్ జి. ఎన్. ఆర్. ప్రసాద్, ఎంసీఏ విభాగం, సీబీఐటీ, సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.ఈ కార్యశాల విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పరిజ్ఞానం అందిస్తూ, ఆధునిక ఫ్రంట్-ఎండ్ డెవలప్‌మెంట్‌లో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు విలువైన వేదికగా నిలుస్తోంది.

## అంతర్గాం మండలంలో అకాల వర్షాల వల్ల తడిసిపోయిన పంటలను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ అంతర్గాం మండలం లోని మద్దిరాల గ్రామంలో పర్యటించారు.నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన వడ్ల పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె, రైతులకు ఎల్లప్పుడూ అండగా రాజ్ ఠాకూర్ ఉంటారని హామీ ఇచ్చారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ జయప్రదం చేయండి

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



కే టి దొడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో అధ్యక్షులకు తెలియజేయునది ఏమనగా తుఫాన్ వాహనాలు ఏర్పాటు చేసుకొని నవంబర్ 01 2025 శనివారం ఉదయాన్నే హైదరాబాద్ లొ జరిగే దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీ లొ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్న. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ద్వారా దళితుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటబోతున్నాం మాదిగ మరియు అనుబంధ సంఘాల నాయకులారా లక్షలాదిగా తరలిరండి దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం, సుమోటో కేసుగా తీసుకోకపోవడం అంటే దళితులపై జరిగే దాడులను ఆమోదించడమే! సిజెఐ గారి పైనే దాడి జరిగితే దేశంలో ఇక సామాన్య దళితుల పరిస్థితి ఏమిటి?ఆత్మగౌరవానికి మించింది ఏది లేదు అగ్రకుల అహంకారంతో కుట్రపూరితంగా దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులపై దళితుల నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా తెలియజేద్దాం కదలిరండి.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ ఉత్తమ్ కుమార్


గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):




జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యూసఫ్ గూడా డివిజన్ లోని కృష్ణ నగర్ లో ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు మరియు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారి తో కలిసి గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు సంపత్ కుమార్ మాట్లాడుతూ అధికారం లో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ కనుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మీ ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి పథకాలు ప్రతి గడపకు చేరుతాయని ప్రత్యక్షము లో ఉన్నవారు అభివృద్ధి చేయలేరు అనే విషయాన్ని గ్రహించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి పరిపాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజలకు అర్థం అయ్యేలా వివరించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు చైర్మెన్ బెల్లయ్య నాయక్ చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్ గారు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ,రాష్ట స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివ సేన రెడ్డి గారు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు సునీత రావ్ గారు,మరియు ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## బీరప్ప మందిర నిర్మాణానికి స్థలం కేటాయించండి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



బీర్కూర్ మండల కేంద్రంలో బీరప్ప మందిరం నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మల్లన్న గొర్రెల, మేకల సహకార సంఘం నాయకులు గురువారం మండల తహసీల్దార్ సాయిభుజంగరావును కోరారు. ఈ సందర్భంగా వారు తహసీల్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాకు బీరప్ప మందిరం ఊరికి “ 3 కి.మీ. దూరం పొలాల్లో ఉందని, మాకు పండగ నిర్వహించడానికి కాలినడకన వెళ్ళ వలసి వస్తుందన్నారు. ఆ మందిరానికి రోడ్డు మార్గం కూడా లేదని, పిల్లలకు, పెద్దలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని కావున తమకు మందిరం నిర్మాణం కోసం ఊరికి దగ్గరగా రోడ్డు మార్గం ఉండే విధంగా స్థలం కేటాయించాలని, గ్రామ పంచాయతీ పరిధిలోనే ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవారి గంగారాం కుర్మ సంఘం నాయకులు బాన్సువాడ బీరుగౌండ, బాన్సువాడ గంగాధర్, బోధన్ పీరుగౌండ, మేత్రి నాగేష్, మేత్రి పీరుగౌండ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో లో తడిసిన ధాన్యాన్ని గురువారం నాడు బాన్సువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుబేర్ పరిశీలించారు. అధికారులు ఆదేశాలు ఇచ్చి,కొనుగోలులో జాప్యం లేకుండా,ధర తగ్గించకుండా కోనెల చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సీనియర్ నాయకులు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, మాజీ రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి,పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిదరి బాలకృష్ణ,నాయకులు రాములు,గాండ్ల సంతోష్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా - డోంగ్లి శ్రీనివాస్

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



ఈ రోజు ఆల్ ఇండియా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం-తెలంగాణ రాష్ట్ర, జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ ఈ ఎన్నిక నియమించడం జరిగింది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డోంగ్లి శ్రీనివాస్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని వారికి అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటీ మెంబర్లు మాట్లాడుతూ ఆల్ ఇండి యా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్ప చెప్పినందుకు ఆల్ ఇండియా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, సంక్షేమ అభివృద్ధి కోసం వారి హక్కుల సాధన కోసం, మంచి సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తాం అని తెలిపారు.

## యెల్దుర్తిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహణ


మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బండ పోసాని పల్లి గ్రామం ఎస్సీ కమిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన వెల్దుర్తి ఎస్ఐ రాజు పోలీస్ శాఖ సిబ్బంది రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కుల ప్రాముఖ్యత, రాజ్యాంగం ద్వారా లభించే సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష రహిత హక్కులపై అవగాహన కల్పించారు.రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా ప్రభుత్వ విభాగాల పాత్రను, ముఖ్యంగా అనుసూచిత జాతులు బలహీన వర్గాల హక్కులను కాపాడడంలో తీసుకుంటున్న చర్యలను వివరించారు.గ్రామస్తులు తమ పౌర హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసు లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చట్టపరమైన అవగాహన, పరస్పర గౌరవం, సామరస్య వాతావరణం పెంపొందించడ మే లక్ష్యంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు

## బి సి జిల్లా మహిళా అధ్యక్షురాలు గా బాజ లలిత నియామకం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గా బాజ లలిత నియామకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు నియామక పత్రం అందచేశారు.బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. బి సి బిల్లులో మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని కోరారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనిధిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో నూతనంగా గ్రూప్ -1 లో ఉత్తీర్ణత సాధించి బీర్కూర్ ఎంపీడీవో గా నియమితులు అయిన శ్రీనిధి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్ మండల ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, నూకల రాము, వడ్ల బస్వరాజ్ , యువ మోర్చా అధ్యక్షుడు కొట్టే వినీష్ ,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సాయిలు ,బిజెపి సీనియర్ నాయకులు బీరుగొండ, పండరి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనిధి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన బీర్కూర్ మండలం నూతన ఎంపీడీవో శ్రీనిధి. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందే విధంగా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంపీఓ మహబూబ్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

